

కాప్రా : సైనిక్‌పురి చౌరస్తాలో జ్యోతిబా పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, తదితరులు

కాప్రా, ఏప్రిల్ 11: అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది జ్యోతిరావు పూలే అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా సైనిక్‌పురి చౌరస్తాలోని పూలే విగ్రహానికి ఎంపీ, ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ శిరీషాసోమశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కార్పొరేటర్లు జే ప్రభుదాస్,దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్తరామారావు, పావనిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బేతాల బాలరాజు, మహిపాల్‌రెడ్డి, సాయిజన్‌శేఖర్, మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి : మచ్చబొల్లారం డివిజన్‌లో పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు

మల్కాజిగిరి : సామాజిక తత్వవేత్త జ్యోతిరావు పూలే చిరస్మరణీయుడని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు.శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మచ్చబొల్లారంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జ్యోతిబా పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని అన్నారు. గౌతమ్‌నగర్ డివిజన్‌లో పూలే విగ్రహానికి కార్పొరేటర్ సునీతారాముయాదవ్, రాము యాదవ్, రమేశ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మల్కాజిగిరి : గౌతమ్‌నగర్‌లో పూలేకు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సునీత రాముయాదవ్, నాయకులు



రామంతాపూర్ : జ్యోతిబా పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి, తదితరులు



ఘట్‌కేసర్ : పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

# అణగారిన వర్గాల ఆశాజ్యోతిబా పూలే

**ప్రముఖ సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను శుక్రవారం మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డితోపాటు కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల, సంఘాల నాయకులు, అధికారులు పూలే విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని ఆయన సేవలను కొనియాడారు.**



మల్లాపూర్ : ఎలిఫెంట్ చౌరస్తాలో పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



రామంతాపూర్ : చిలుకానగర్‌లో పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మేడ్చల్ కలెక్టరేట్‌లో జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా అధికారులు, సిబ్బంది



బోడుప్పల్ : పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మంద సంజీవరెడ్డి తదితరులు



పోచారం : మున్సిపాలిటీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు



జవహర్‌నగర్ : పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సురేందర్ తదితరులు



కీసర చౌరస్తాలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు



రామంతాపూర్ : జ్యోతిరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మలిదశ ఉద్యమ కారుడు పిట్టల నరే

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



అంతాయిపల్లిలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీ ఈటల, ప్రభుత్వ విప్ పట్నం

శామీర్‌పేట, ఏప్రిల్ 11 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. తూంకుంట మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో జిల్లా స్థాయిలో 389 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నాయన్నారు. ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బీ. నర్సింలుయాదవ్, తాసీల్దార్ యాదగిరిరెడ్డి, కమిషనర్ వెంకటగోపాల్, వివిధ పార్టీల నేతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను కేంద్రం తగ్గించాలి



మల్కాజిగిరిలో ఐద్వా ఆధ్వర్యంలో కట్టెల పొయ్యిపై వంట చేస్తూ నిరసన తెలుపుతున్న మహిళలు

మల్కాజిగిరి ఏప్రిల్ 11 : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఐద్వా మహిళ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మల్కాజిగిరిలో గ్యాస్ ధరలను తగ్గించాలని కట్టెల పొయ్యిపై వంట చేస్తూ ఐద్వా నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఐద్వా ప్రధాన కార్యదర్శి ఎం వినోద, మండల ప్రధాన కార్యదర్శి మంగ, నజీమా, ఎస్ రాజ్యలక్ష్మి, అనిత, షాహిన్, నరసమ్మ, కే పద్మ , అంజమ్మ, ఫౌజియా, అరుణ, లక్ష్మి, పద్మావతి, రాధమ్మ, కవిత పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మర్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మల్కాజిగిరి ఏప్రిల్ 11 : మల్కాజిగిరి డివిజన్ వాజ్‌పేయ్‌నగర్‌లో ఆర్‌యూబీ నిర్మాణ పనుల కోసం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి సుమారు 25 సార్లు రైల్వే జీఎం ఆఫీస్‌కు వెళ్లి అవసరమైన అనుమతులు పొందేందుకు విశేషంగా కృషి చేశారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. పనులకు అనుమతి లభించడంతో శుక్రవారం ఎమ్మెల్యే చిత్రపటానికి మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పరశురాంరెడ్డి,అంజయ్యతదితరులు పాల్గొన్నారు.

## స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలి

### మేడ్చల్‌లో దస్తావేజు లేఖరుల ఆందోళన



మేడ్చల్, ఏప్రిల్ 11 : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని దస్తావేజు లేఖరులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖరులు మాట్లాడుతూ.. స్లాట్ బుకింగ్ విధానంలోని లోపాల వలన దరఖాస్తుదారులతో పాటు కార్యాలయ సిబ్బందికి సైతం తీవ్ర ఇబ్బందులు కలిగే అవకాశం ఉందన్నారు. అనంతరం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ మధుసూదన్‌రెడ్డితో పాటు సబ్‌రిజిస్ట్రార్‌లు రేణుక, మధుబాబుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నవీన్ కుమార్, లక్ష్మణ్, రామారావు, రాంగణేశ్, బాగిరెడ్డి, బిట్టు, వందన తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

మేడ్చల్, ఏప్రిల్ 11 : గంజాయి తరలిస్తున్న వ్యక్తిని శుక్రవారం మేడ్చల్ ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్‌కు ఉమర్ అలీ(27) నగరం నుంచి మేడ్చల్‌కు గంజాయి తరలిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. శుక్రవారం ఎక్సైజ్ అధికారులు మజీద్‌పూర్-మేడ్చల్ రోడ్డులో నిఘా పెట్టి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో గంజాయిని బైక్‌పై తరలిస్తూ ఉమర్ అలీ పట్టుబడ్డాడు. అతడి వద్ద 1.2 కిలోల గంజాయి లభించింది. నిందితుడిని అదుపులోకి తీసుకొని గంజాయి, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ నవనీత తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

పోచారం,ఏప్రిల్11 : పోచారం పోలీస్‌స్టేషన్ పరిధి వెంకటాపురం సమీపంలో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఈనెల 10న వెంకటాపురం సమీపంలో రోడ్డు పక్కన గుర్తు తెలియని వ్యక్తి పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు వెళ్లి పరిశీలించగా సుమారు 60 ఏండ్ల వయసు ఉన్న వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడు స్థానికంగా బిక్షాటన చేసే వ్యక్తిగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసుల తెలిపారు.

## ప్రభుత్వ అసమర్థత వల్లే నత్త నడకన రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు



ఘట్‌కేసర్, ఏప్రిల్ 11: రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్లే ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన జరుగుతున్నాయని బీఆర్ఎస్ సోషల్ మీడియా మేడ్చల్ జిల్లా సభ్యులు ఎండీ సిరాజ్ ఆరోపించారు. ఘట్‌కేసర్‌లో నిర్మాణంలో ఉన్న రైల్వేబ్రిడ్జికి ఇరుపక్కలా రోడ్డు గుంతలమయం కావడంతో వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పట్టణ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డును చదును చేయించారు. కార్యక్రమంలో పట్టణ జేఏసీ సభ్యులు బచ్చు నగేశ్ గుప్త, డాక్టర్ ములుగురం జంగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



ధాన్యం సేకరణపై అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 11 : రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పేర్కొన్నారు. పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సుగుణబాయి, వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రకళ, రైస్ మిల్లుల యజమానులతో శుక్రవారం జిల్లాలో యాసంగికి సంబంధించి 'ధాన్యం సేకరణ'పై అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 13 కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభించాలన్నారు. వడ్లను తడి, తాలు, దుమ్ము లేకుండా తూర్పారబట్టి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల ధాన్యాన్ని ఎట్టిపరిస్తులలో కొనుగోలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశంచారు. రైస్ మిల్లుల యజమానులను సన్నవడ్ల దిగుమతుల సమయంలో జాగ్రతలు పాటించి వాటిని ప్రత్యేకంగా లాట్లు వేసి సపరేట్ రిజిస్టర్లు మెయింటేన్ చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు. రైతులు ధాన్యం అమ్మిన 48 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు జమచేయాలని అధికారులకు సూచించారు.

## వక్ఫ్ బిల్లు సవరణకు వ్యతిరేకంగా ర్యాలీలు




ఘట్‌కేసర్ పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు




మౌలాలిలో నిరసన తెలుపుతున్న ముస్లిం మైనార్టీలు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 11: పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లు చట్ట సవరణకు వ్యతిరేకంగా ఘట్‌కేసర్ పట్టణంలో శుక్రవారం జమా మసీదు కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ముస్లింల మనోభావాలు దెబ్బతినేలా వక్ఫ్ బిల్లు సవరణను ఆమోదించినట్లు వారు ఆరోపించారు. సవరించిన బిల్లును వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. జమామసీదు, మహమ్మదీయ మసీదు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ర్యాలీలో అబ్దుల్ అజీజ్, నబితోపాటు జమా మసీద్, మహమ్మదీయ మసీదుకు చెందిన ముస్లింలు పాల్గొన్నారు.

### మౌలాలిలో మైనారిటీల నిరసన

మల్కాజిగిరి : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించిన వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని ముస్లిం మైనార్టీలు డిమాండ్ చేశారు. కేంద్రం వక్ఫ్ చట్టాన్ని సవరించడం ఏమిటని ప్రశ్నిస్తూ శుక్రవారం మౌలాలిలో మైనార్టీలు నిరసన వ్యక్తం చేశారు. వక్ఫ్ బిల్లును పునరుద్ధరించాలని వారు కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

- రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు



నాగారంలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 11 : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు పేర్కొన్నారు. నాగారం మున్సిపాలిటీ కన్వెన్షన్ హాల్‌లో రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధి మల్కాజిగిరి జోన్‌లోని 11 పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసిన 1,460 సీసీ కెమెరాలను శుక్రవారం కమిషనర్ సుధీర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. నేరస్తులకు శిక్ష పడేవిధంగా సీసీ కెమెరా ఫుటేజీలు ఎవిడెన్స్‌గా పనిచేస్తాయన్నారు. కార్యక్రమంలో డీసీపీ పద్మజ, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఐటీ సెల్ ఏసీపీ నరేందర్‌గౌడ్, ఏసీపీలు చక్రపాణి, మహేశ్‌గౌడ్, కీసర సీఐ శ్రీనివాస్‌తోపాటు పలు పోలీస్‌స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు కెరీర్‌పై దృష్టి సారించాలి



విజేతలకు బహుమతులను అందజేస్తున్న అధ్యాపకులు

మేడ్చల్, ఏప్రిల్ 11 : కళాశాలలో చేరిన మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులు కెరీర్‌పై దృష్టి సారించాలని మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామిరెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాల ప్రాంగణంలో ఎంబీఏ ఫ్రెషర్స్ పార్టీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ చదువుపైనే దృష్టి పెట్టాలన్నారు. తమ కోర్సుకు సంబంధించిన అంశాల్లో సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని సూచించారు. కృత్రిమ మేధకు సంబంధించిన పరిజ్ఞానాన్ని నేర్చుకుంటే ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు.

అనంతరం నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంబీఏ హెచ్‌వోడీ డాక్టర్ రామాంజనేయులు, బోధన. బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సూపరింటెండెంట్ దృష్టికి 1104 యూనియన్ సమస్యలు

బోడుప్పల్, ఏప్రిల్ 11: హబ్సిగూడ సర్కిల్ టీఎస్ఎస్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రతిమను శుక్రవారం 1104 యూనియన్ ప్రాంతీయ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌నాయిక్, నిరంజన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు బోడుప్పల్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.

**CAUTION NOTICE**

The general public is hereby informed that my client, Smt. Battula Jaya Lakshmi, W/o. Battula Veera Venkata Satyanarayana, is the absolute owner and possessor of all that the Plot bearing Nos. 216 & 216/A, each admeasuring 200 Sq.Yards, total admeasuring 400 Sq.Yards or 334.44 Sq.Mtrs, in Sy.No.415 Part, situated at Rampally Village, under Nagaram Municipality, Keesara Mandal, Medchal-Malkajgiri Mandal, bounded by: **North : Plot No.217, South : 25' Wide Road, East: 20' Wide Road, West: Plot Nos. 215 & 215/A,**

It came to knowledge of my client, that some third parties are trying to alienate the said property by posing themselves as Battula Veera Venkata Satyanarayana. **The General Public is hereby cautioned not to deal with any such fraudulent imposters and my client is not responsible for any of such transactions. Except my client, no other person/persons are having right, title or interest over the above said property.**

**J.SRINIVASA RAO, Advocate**
**Flat No.123, 1st Floor, Vasavi's Indraprasta, Street No.1, Czech Colony, Sanathanagar, Hyderabad - 500018,**
**Cell No.97045 44255, 98856 44255**
**srinivasaraojakka72@gmail.com**

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that under the instructions of my client Theratipally Pavan Kumar, S/o. Theratipally Venkataiah, Occ: Business, R/o. Flat No. 301, Aditya Summit, Road No. 82, Veterinary Colony, Film Nagar, Shaikpet, Hyderabad, Telangana-500 096, Cell No. 7893084848 and he purchased the Plot No. 29/A, admeasuring 250 Sq.yards or 209 Sq.mtrs. in Sy.Nos. 93 and 94, situated at Ward No. 4, Block No. 9, Bagh Hayathnagar Village, Hayathnagar Mandal, Ranga Reddy District and bounded by North: Plot No. 30, South: 30 wide Road, East: Plot No. 29, West: Plot No. 28 through a Regd. Sale Deed Doc.No. 131/2001 of SRO Hayathnagar from T.Bharathamma. That on 27-03-2025, he noticed that the original link document i.e., Sale Deed Doc.No. 2018/1982, Book-I, Dt. 18-03-1982, Registered at SRO Hayathnagar pertaining to the above said property was lost from his custody at Uppal Bhagayath Xerox Centre, as such my client hereby request the public that if anyone found kindly return the same to me or to my client. If any person having any objections may notify the same to me or to my above said client within (7) days of publication of this notice. If anyone misuses the said document my client will not be responsible.

**Sd/- V.LINGASWAMY,**
M.B.A., LL.B., Advocate
Plot No. 37, Maitripuram Colony,
Karmanghat, Saroornagar,
R.R. District-500 079,
**Cell No. 9848389497.**